


# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A' Grade
ISO 2001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooksvizag2019@gmail.com
ఫోన్ : 0891-2844000

June 25 - july 01, 2023

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan

సంపుటి : 2 | సంచిక : 72 | పేజీలు : 6


ప్రతి ఏడాది రాష్ట్రంలో లక్షల మంది ఇంజినీరింగ్ విద్యార్థులు పట్టభద్రులు అవుతున్నారు. అయితే ఇందులో కొంతమంది విద్యార్థులు మాత్రమే ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకుంటున్నారు. మిగిలిన వారు ఉద్యోగాల కోసం ఆశగా ఎదురుచూస్తు.. నిరీక్షణతోనే సమయాన్ని వృథా చేసుకుంటున్నారు. దీనికి కారణం ఆయా పరిశ్రమలు, ఐటీ సంస్థల అవసరాలకు అనుగుణంగా విద్యార్థుల్లో నైపుణ్యం, సన్నద్ధత లేకపోవడమే. అయితే విద్యార్థుల ఉన్నత భవిష్యత్‌కు పెద్ద సవాలుగా మారిన ఈ పరిస్థితిని చక్కదిద్దుతూ విద్యార్థుల ఉద్యోగ కల్పన దిశగా అడుగులు వేస్తోంది ఆంధ్రవిశ్వవిద్యాలయం. ఈ దిశగా వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి తీసుకున్న నిర్ణయాలు అద్భుత ఫలితాలనిస్తున్నాయి. ఇందుకు వర్సిటీలో ఏర్పాటైన ది డిజిఫాక్ సెంటర్ సేవలు కొలమానంగా నిలుస్తున్నాయి. విద్యార్థుల సంపూర్ణ నైపుణ్యానికి, ఉద్యోగ అవకాశాలకు బాటలు వేస్తున్నాయి. ఏడాదిగా ఈ సెంటర్ అందిస్తున్న సేవలు విద్యార్థుల నైపుణ్యానికి వారధిగా... ఉద్యోగ సాధనకు సారథిగా నిలుస్తూ అందరి మన్ననలు అందుకుంటున్నాయి.

- 'ది డిజిఫాక్' సెంటర్ సేవలతో ఏయూకు బహుళ ప్రయోజనం
- నైపుణ్య శిక్షణ, ఉద్యోగాలు దిశగా వర్సిటీ విద్యార్థులు ముందడుగు
- అద్భుత ఫలితాలనిస్తున్న వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి ముందస్తు విజన్
- ఇటు నైపుణ్య శిక్షణ, అటు ఉద్యోగ అవకాశాల కల్పన దిశగా మంచి ఫలితాలు




# నైపుణ్య సారథి.. ఉద్యోగ వారధి

వివరాలు 2,3లో



గతేడాది ఏయూతో ది డిజిఫాక్ ఎంఓయూ నాటి చిత్రం

## మహారాజ్ విక్రమ్‌దేవ్ వర్మకు ఘననివాళి

వివరాలు 3లో



## 'ఇస్రో' స్టార్ట్‌కు..
## నోడల్ కేంద్రంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం

**ఏయూన్యూస్, జూన్ :** ఇస్రో నూతనంగా ప్రారంభించిన 'స్పేస్ సైన్స్ అండ్ టెక్నాలజీ అవేర్నెస్ ట్రైనింగ్ (స్టార్ట్)' ఆన్లైన్ శిక్షణ కార్యక్రమానికి నోడల్ కేంద్రంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం వ్యవహరించనుంది. ఇస్రో నూతనంగా బీటెక్ చివరి సంవత్సరం, ఎమ్మెస్సీ ఫిజిక్స్ విద్యార్థులకు ఉప యుక్తంగా ఇండస్ట్రీ లెవెల్ ఆన్లైన్ శిక్షణ కార్య క్రమం నిర్వహిస్తోంది. భారతీయ శాస్త్రవేత్తలు, ఇస్రో కేంద్రాల నిపుణుల ఈ కార్యక్రమంలో భాగస్వాములవుతారు. దీనికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇస్రో నుంచి అందుకుంది. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి సమక్షంలో రిజి స్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్ నుంచి భౌతిక శాస్త్ర విభాగాధిపతి ఆచార్య ఎస్.శ్రీనివాసరావు ఉత్తర్వులను ఇటీవల స్వీకరించారు. ఏయూ ఎమ్మెస్సీ ఫిజికల్ సైన్సెస్, బీటెక్ చివరి సంవత్సరం విద్యార్థులు ఆన్లైన్లో తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. తరగతులు జులై 20. నుంచి ఆగస్టు 10 వరకు నిర్వహించ నున్నారు.



# నైపుణ్య సారథి.. ఉద్యోగ వారధి



## ఏడాదిలో 400 మందికి నైపుణ్య శిక్షణ

ఇంజినీరింగ్ విద్యార్థుల్లో నైపుణ్య శిక్షణను పెంపొందించేందుకు ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ది డిజిఫాక్ సంస్థతో 2022లో ఎంఓయూ కుదుర్చుకుంది. ఈ ఎంఓయులో భాగంగా ది డిజిఫాక్ ప్రతినిధులు గత ఏడాది కాలంగా 400 మంది విద్యార్థులకు వివిధ అంశాల్లో నైపుణ్య శిక్షణ అందించారు. ఔవుట్ సిస్టమ్స్ , డేటా ఆప్టస్ , వెబ్ డవలప్‌మెంట్, మొబైల్ యాప్ ప్రోగ్రామింగ్ కోడిండ్ అంశాల్లో విద్యార్థులకు పూర్తిస్థాయిలో శిక్షణ అందించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో తో పాటు అనుబంధ కళాశాల విద్యార్థులకు సైతం ఈ శిక్షణ అందిస్తున్నారు. 6 నెలల శిక్షణలో విద్యార్థులను పూర్తి నైపుణ్య వంతులుగా తీర్చిదిద్దుతుతున్నారు. బేసిక్ స్కిల్స్‌తో పాటు జాబ్ ఓరియంట్ స్కిల్స్ పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. దీంతో పాటు నైపుణ్యంపై సర్టిఫికేషన్ కోసం అంతర్జాతీయ సంస్థ ఎగ్జామ్ దిశగా విద్యార్థులను సన్నద్ధం చేసి టెక్నికల్ నాలెడ్జి సర్టిఫికేషన్ సైతం పూర్తి చేయిస్తున్నారు. అంతే కాకుండా ఉద్యోగాల కల్పన దిశగా కూడా ది డిజిఫాక్ సేవలందిస్తోంది. ఇప్పటి వరకు ఈ సంస్థ 25 మందికి ఉద్యోగాలు కల్పించగా మరిన్ని ఉద్యోగ అవకాశాలు త్వరలోనే సాకారం కానున్నాయి. దీంతో పాటు ప్రముఖ కంపనీల్లో ఉద్యోగ అవకాశాలు పట్ల కూడా ది డిజిఫాక్ వర్సిటీ విద్యార్థులకు అవగాహన కల్పిస్తు ప్రోత్సహిస్తోంది.



## నైపుణ్యం.. ఉద్యోగాలే లక్ష్యం..

సాఫ్ట్ వేర్ రంగంలో స్థిరపడాలనే విద్యార్థులకు నైపుణ్యం అత్యంత కీలకం. ఈ దిశగా విద్యార్థులు ముందు నుంచి ప్రణాళిక రచించుకోవాలి. కోర్సు పూర్తయిన నాటికి ఐటి కొలువుల సాధన దిశగా పూర్తి నైపుణ్యాన్ని అందిపుచ్చుకోవాలి. ఇందులో భాగంగానే ఆంధ్ర విశ్వవిద్యాలయంతో మా కంపెనికి ఎంఓయూ కుదిరింది. నైపుణ్యం పెంపుపై ఆసక్తి కలిగిన విద్యార్థులకు మా సంస్థ ద్వారా శిక్షణ అందిస్తున్నాం. బీటెక్, ఎంటెక్ తో పాటు పలు సైన్స్ కోర్సులు విద్యార్థులకు సైతం శిక్షణ అందించడం జరుగుతోంది. శిక్షణ తరగతులు ప్రారంభం సమయంలో అన్ని విభాగాలకు ముందస్తు సమాచారం అందిస్తున్నాం. ఆ మేరకు విద్యార్థులు వర్సిటీలోని డిజిఫాక్ కార్యాలయాన్ని సంప్రదించి శిక్షణలో చేరొచ్చు. ఏడాదికాలంగా 400 మందికి పైగా విద్యార్థులకు డిజిఫాక్ ద్వారా శిక్షణ అందించాం. దీంతో పాటు పదుల సంఖ్యలో నాలుగు నుంచి నాలుగున్నర లక్షల ప్యాకేజీతో ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించాం. ఈ నైపుణ్య శిక్షణను వర్సిటీ విద్యార్థులంతా వినియోగించుకోవాలని కోరుతున్నాం.

- అమల్‌రాజ్, వ్యవస్థాపకుడు ది డిజిఫాక్

### హైదరాబాద్, బెంగుళూరు వెళ్లాలనుకున్నా..



మాది విశాఖలోనీ ఎంవీపీ కాలనీ, నేను ఆంధ్ర విశ్వవిద్యాలయంలోనే బిటెక్, ఎంటెక్ పూర్తి చేశాను. 2022లో చివరి సెమిస్టర్‌లో ఉండగానే ఇక్కడ శిక్షణలో చేరాను. విద్యార్థుల ఉద్యోగ భవిష్యత్తుకు అనుగుణంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య ప్రసాద్ రెడ్డి, ఉన్నతాధికారులు ది డిజిఫాక్ ద్వారా వర్సిటీ లోనే శిక్షణ అందుబాటులో ఉంచడం మా అదృష్టంగా భావిస్తున్నాను. నిజానికి చదువు పూర్తి అయిన అనంతరం నైపుణ్య శిక్షణ కోసం బెంగళూరు లేదా హైదరాబాద్ వెళ్లాలని భావించాను. అయితే మా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ద్వారా వర్సిటీలోనే శిక్షణ అందుబాటులో ఉందని తెలుసుకుని డిజిఫాక్ లో చేరడం జరిగింది. ఇక్కడ పూర్తి నైపుణ్యవంతమైన శిక్షణ అందిపుచ్చుకున్నాను.

- పైలా శ్రీరామ్, విద్యార్థి



### శిక్షణతో పాటు ఉద్యోగమూ పొందా..



నేను ఏయూలో బీటెక్ చదివాను. చివరి సెమిస్టర్‌లో ఇక్కడ శిక్షణలో చేరాను, 2022 రిలీవింగ్ కోవిడ్ బ్యాచ్ కావడంతో కోర్సు తరగతులంతా ఆన్‌లైన్‌లోనే జరిగిపోయి. దీంతో ఆశించిన స్థాయిలో వర్సిటీ వనరులను వినియోగించుకోలేకపోయాను. అయితే ఉద్యోగ సాధనలో భాగంగా నైపుణ్యాన్ని అందిపుచ్చుకునేందుకు వర్సిటీలో ఏర్పాటు చేసి ది డిజిఫాక్ శిక్షణ అందిస్తుందని తెలుసుకొని ఈ సెంటర్‌ను సంప్రదించాను. నా ఆశక్తికి అనుగుణంగా ఇక్కడి వారు ఆవుట్ సిస్టమ్స్, లోకోడ్ డవలప్‌మెంట్‌లో పూర్తి శిక్షణ అందించారు. శిక్షణ అనంతరం రూ.4 లక్షల ప్యాకేజీతో ఇదే సంస్థలో ఉద్యోగం కూడా లభించింది. ప్రస్తుతం ది డిజిఫాక్ ద్వారా మెడికల్ సెక్టార్‌కు అవసరమైన ఓ యాప్ తయారీ ప్రాజెక్టులో పనిచేస్తున్నాను.

- ఈ. హారిక, ఏయూ విద్యార్థిని

### కోడింగ్‌లో నైపుణ్యం సాధించా..



ఏయూ ఉమెన్స్ ఇంజనీరింగ్‌లో సీఎస్ఈ విద్యనభ్యసిస్తున్నాను. మాది భీమిలి కాగా నాన్న ఎలక్ట్రిషియన్, అమ్మ గృహిణి. ఏయూలో ఏర్పాటు చేసిన ది డిజిఫాక్ ద్వారా నైపుణ్యాన్ని అందిపుచ్చుకున్నాను. కోడింగ్, టూల్స్ వినియోగంలో నైపుణ్యాన్ని, వేగవంతమైన షార్టుకట్స్‌ను తెలుసుకున్నారు. తద్వారా తక్కువ సమయంలో వర్కు ప్రోసస్ చేసే ప్రావీణ్యం లభించింది. దీంతో పాటు నెల క్రితమే ఉద్యోగ అవకాశం కూడా లభించింది. ఈ సెంటర్ ఏర్పాటుతో మా భవిష్యత్‌కు వర్సిటీ నాకు మంచి సపోర్టు అందించింది. ది డిజిఫాక్ ప్రతినిధులు సైతం మాకు అవసరమైన గైడెన్స్, శిక్షణ అందిస్తూ పెద్ద ఎత్తున ప్రోత్సహించారు.

- ఓ.పావని కల్యాణి, ఏయూ విద్యార్థిని

### శిక్షణతో నా సామర్థ్యాన్ని పెంచుకున్నా...



మాది దువ్వాడ. నాన్న రియల్ ఎస్టేట్ చేస్తుండగా అమ్మ ఓ ప్రైవేట్ స్కూల్‌లో టీచర్‌గా వర్కు చేస్తున్నారు. నేను వర్సిటీ స్టాటస్టిక్స్ విభాగంలో విద్యనభ్యసించాను. 2022 పాస్ అవుట్ బ్యాచ్ విద్యార్థినిని. మా విభాగం ద్వారా లభించిన సమాచారంతో స్టాటస్టిక్స్ ద్వారా ఐటీ సంస్థల్లో ఉద్యోగాలు పొందొ చ్చని తెలిసింది. ఇందులో భాగంగా డేటా ఇంజినీరింగ్‌లో వర్సిటీలో ఏర్పాటు చేసిన డీజీ ప్యాక్ సంస్థ శిక్షణ అందిస్తున్నట్లు తెలుసుకున్నాను. దీంతో ఆ సెంటర్‌ను సంప్రదించడంతో నా ఆసక్తిని గమనించి శిక్షణ ఇచ్చేందుకు ఎంపిక చేశారు. దీంతో శిక్షణతో నా సామార్థ్యాన్ని పెంచుకున్నాను. నైపుణ్యంతో పాటు ఉద్యోగ అవకాశాలపై అవగాహన పెరింగింది. త్వరలోనే ఓ ఉద్యోగ సంస్థ ఇంటర్వ్యూలో పాల్గొననున్నాను.

- కె.ధనుంజయ, ఏయూ విద్యార్థి

## నైపుణ్యంపై సర్టిఫికేషన్ అందిస్తోంది



మాది అనకాపల్లి, ఏయూలో కెమికల్ ఇంజినీరింగ్ పూర్తిచేశాను. సాఫ్ట్ వేర్ రంగంలో ఉద్యోగం పొందాలనే ఆకాంక్ష ఉండటంతో వీసీ ప్రసాదరెడ్డి గారి సూచనల మేరకు ది డిజిఫాక్ సెంటర్ అధికారులను సంప్రదించాను. నా ఆశక్తి తెలుసుకొని కొత్త బ్యాచ్ ప్రారంభమైనప్పుడు పిలుస్తామని చెప్పారు. అందుకు అనుగుణంగా 2 నెలలు తరువాత నాకు ఫోన్ చేయడంతో శిక్షణలో చేరాను. అవుట్ సిస్టమ్స్, డేటా సర్వర్ వంటి అంశాలతో పాటు యాప్స్ తయారీ, ప్రాజెక్ట్ రిలేటెడ్ అంశాల్లో పూర్తి నైపుణ్యాన్ని పెంచుకున్నాను. అయితే ఈ సంస్థ నైపుణ్య శిక్షణతో పాటు నాలెడ్జి సర్టిఫికేషన్ సహకారం కూడా అందిస్తోంది. నేర్చుకున్న నైపుణ్యంపై ప్రముఖ కంపనీ నిర్వహించే టెస్ట్ ద్వారా సర్టిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేస్తున్నారు. దీని సహకారంతో ఏ కంపనీలో ఉద్యోగానికి వెళ్లిన అవకాశాలు ఎక్కువగా లభిస్తాయి.

**– బి.హరిప్రసాద్,** వర్సిటీ విద్యార్థి

## నైపుణ్యంతో ఆత్మవిశ్వాసం పెరిగింది



మేము విజ్ఞాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ ఫర్ ఉమెన్స్‌లో సీఎస్ఈ చదువుతున్నాయి. ది డిజిఫాక్ ద్వారా మాకు నైపుణ్య శిక్షణ అందించేందుకు కళాశాల లో డేమో క్లాసులు ఇవ్వడం జరిగింది. ఓ ప్రాజెక్టులో భాగం గా నైపుణ్య శిక్షణ అందించడంతో పాటు ఉద్యోగ అవకాశం కల్పించడం కోసం ఎంపికలు జరిగాయి. మా కళాశాల నుంచి 66 మంది విద్యార్థులను శిక్షణకు ఎంపిక చేశారు. అనంతరం సామర్థ్యాలకు అనుగుణంగా పరీక్షలు నిర్వహించి విద్యార్థుల సంఖ్యను 24కు కుదించారు. అనంతరం ఆ సంఖ్య 12కు చేరింది. ప్రస్తుతం 12 మంది డీజీ ప్యాక్ ద్వారా నైపుణ్య శిక్షణ పొందుతున్నాము. శిక్షణ అనంతరం ఇదే కంపనీలో ఉద్యోగ అవకాశం పొందాలని భావిస్తున్నాము. విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాన్ని పెంచేందు కు ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు ఇలాంటి అవకాశాన్ని అందుబాటులోకి తేవడం అభినందనీయం. ఈ అవకాశాన్ని పూర్తి స్థాయి లో వినియోగించుకొని మంచి ఉద్యోగం సాధిస్తాం.

**– కె.అంజలి ప్రవళిక, పి.జోష్న,** విజ్ఞాన్ ఇంజినీరింగ్ కాలేజ్

## ప్రాజెక్ట్స్ రిలేటెడ్‌గా నైపుణ్యం పొందాను



మాది విజయనగరం. ఏయూలో ఎమ్మెస్సీ స్టాటస్టిక్స్ చదువుతున్నాను. నాన్న ఓ ప్రైవేట్ కంపనీలో అకౌంటెంట్‌గాను ఉద్యోగం చేస్తున్నారు. అమ్మకూడా ప్రైవేట్ జాబ్ చేస్తున్నారు. స్టాటస్టిక్స్ వారికి కూడా వర్సిటీలోని ది డిజిఫాక్ సెంటర్ ద్వారా శిక్షణ ఇస్తున్నట్లు తెలుసు కున్నాను. దీంతో ఆ కార్యాలయాన్ని సంప్రదించడం అనంతరం శిక్షణలో చేరడం జరిగాయి. స్టాటస్టిక్స్‌లో తరగతులకు హాజరవుతూనే ఇక్కడ శిక్షణ తీసుకుంటున్నాను. అవుట్ సిస్టమ్స్, డేటా అప్స్‌లో నైపుణ్యంతో పాటు ప్రాజెక్ట్స్ రిలేటెడ్ శిక్షణపై అవగాహన పెంచు కున్నాను. ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చు కోవడంలో ఈ శిక్షణ ఎంతగా నో ఉపయోగపడనుంది. ఎస్‌క్యూఎల్, ఈటీఎల్ టూల్స్ వినియోగంపై అవగాహన పెరిగింది. సెంటర్ ద్వారా అందిస్తున్న శిక్షణా తరగతులతో పాటు ఉద్యోగ కల్పన దిశగా అందిస్తున్న సహకారం చాలా బాగుంది.


**– డి.దీపిక,** ఏయూ విద్యార్థిని

## నైపుణ్యంపై అవగాహన పెంచుకున్నా



వర్సిటీలో ఎమ్మెస్సీ స్టాటస్టిక్స్ పూర్తిచేశాను. మాది నగరంలోని ఓల్డ్ పోస్టు ఆఫీసు ప్రాంతం, నాన్నది ఫిషింగ్ వర్కు కాగా అమ్మ గృహిణి. స్టాటస్టిక్స్ విభాగ ఆచార్యుల సూచనలతో ది డిజిఫాక్‌లో శిక్షణలో చేరడం జరిగింది. గతంలో నేను క్వాంట్ సిస్టమ్స్‌లో వర్కు చేశాను. మరింత నైపుణ్యం పెంచుకోవాలనే ఉద్దేశంతో ఇక్కడ శిక్షణలో చేరాను. శిక్షణ ద్వారా ప్రాజెక్టుల్లో డేటా ఇంజినీరింగ్ రోల్ , అవుట్ సిస్టమ్స్, టైపింగ్, బేసిక్స్ ఇలా అనేక అంశాల్లో నైపుణ్యానికి బాటలు వేశారు. దీంతో ప్రాజెక్టు ఇన్నే ఎలా వర్కు చెయ్యాలి, అందులో వినియోగించాల్సిన ప్రాక్టికల్ టెక్నిక్ ఏంటనేది నేర్చుకున్నాను. వర్సిటీ అధికారులు అందుబాటులో ఉంచిన ఈ శిక్షణ ద్వారా మా భవిష్యత్‌కు మంచి మార్గం లభించింది.

**– కె.స్వరూప,** ఏయూ విద్యార్థిని



# మహారాజ్ విక్రమ్‌దేవ్ వర్మకు ఘననివాళి




**ఏయూ న్యూస్ , జూన్ :** ఆంధ్రా యూనివర్సిటీలో ఫిజిక్స్ డిపార్ట్ మెంట్ గా పేరు ఉన్న మహారాజా విక్రమ్ దేవ్ వర్మ 154వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్ పూల మాల వేసి నివాళ్లు అర్పించారు. అలాగే ఉత్కల్ సమాజ్‌వాదీ అధ్యక్షుడు కళింగ ఒడియా అకాడమీ అధ్యక్షుడు జె. నాయక్, సురేంద్ర బెహ్రా, జైపూర్ రాజమాత, మయాంక్ కుమారి డియో, రాజకుమారి లలితా డియో, హైకోర్టు న్యాయవాది, జ్ఞానువివేక్ కర్రా, న్యుమిస్మాటిస్ట్ వెంకటేష్ కందుల, సిహెచ్‌న్యూ భారత్ సప్లయర్స్ గిరిధర్, రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు జగపతి రాజు తదితరులు విక్రమ్ దేవ్ వర్మ విగ్రహానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించారు. మహారాజా విక్రమ్ డియో విద్య, సంస్థలు, దేవాలయాలు, కళలు, హస్తకళలు, తెలుగు మరియు ఒడియా సాహిత్యం, థియేటర్, తెలుగు, ఒడియా గద్యం మరియు పద్యాలకు అపారమైన విరాళాలు అందించిన గొప్ప మహారాజుగా రిజిస్ట్రార్ కృష్ణమోహన్ పేర్కొన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంకు, పాండురంగ దేవాలయం, చెంగల్రావుపేటలోని రామమందిరం, ఘోసా ఆసుపత్రి, మహారాణి పేటలోని కృష్ణ మఠం, మహారాణిపేటలోని హాస్టల్ అనేక ఇతర సంస్థలకు ప్రధాన దాతగా పేరు తెచ్చుకున్నారన్నారు.

# చెయిర్ ప్రొఫెసర్ ఏర్పాటుకు నిధులు అందజేత

## సింబయాసిస్ టెక్నాలజీస్ పేరుతో సిఎస్ఈలో చెయిర్ ప్రొఫెసర్ ఏర్పాటు




**ఏయూ న్యూస్, జూన్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగంలో చెయిర్ ప్రొఫెసర్ ఏర్పాటుకు సింబయాసిస్ టెక్నాలజీస్ సంస్థ ముందుకు వచ్చింది. ఈ మేరకు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డిని ఆయన ఛాంబర్‌లో కలిసి ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ సమక్షంలో సింబయాసిస్ టెక్నాలజీస్ సిఈఓ ఒరుగంటి నరేష్‌కుమార్ రూ. 12 లక్షలు నిధులు చెక్కు ను అందజేసారు. ఆంధ్రవిశ్వ విద్యాలయంలో జరుగుతున్న అభివృద్ధి, నూతన ప్రాజెక్టులను చేపట్టిన వీసీ ఆచార్య ప్రసాద రెడ్డిని సింబయాసిస్ ఈ సందర్భంగా నరేష్ కుమార్ అభినందించారు. కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్, ఏయూ అకడమిక్ సెనేట్ సభ్యులు డాక్టర్ కుమార్ రాజా తదితరులు పాల్గొన్నారు.

# ఈ వారం డాక్టరేట్లు

## నెగెస్సా మొకోనా తుమాకు డాక్టరేట్



**ఏయూన్యూస్, జూన్ :** ఆంధ్రా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్, ఆంత్రోపాలజీ విభాగంలో పరిశోధన చేసిన నెగెస్సా మొకోనా తుమాకు ఏయూ డాక్టరేట్ లభించింది. ఈసంధర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ఆయన చాంబర్‌లో తుమాకు పిహెచ్‌డి ప్రొసీడింగ్ అందించి అభినందనలు తెలిపారు. ఆంత్రోపాలజీ విద్యార్థులు, పరిశోధకులు, ఆచార్యులు, నెగెస్సా మొకోనా తుమాకు ను అభినందించారు.

## మాధవి లత కి డాక్టరేట్



**ఏయూన్యూస్, జూన్ :** ఆంధ్రా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ పరిశోధకురాలు బి. మాధవి లత కు ఏయూ పీహెచ్ డీ అవార్డు లభించింది. ఫిజిక్స్ విభాగంలో తన పరిశోధన విజయవంతంగా చేసారు. ఈసందర్భంగా ఏయూ వి.సి. ఆచార్య పి.వి.జి.డి. ప్రసాద్ రెడ్డి పీహెచ్‌డీకి సంబంధించిన ప్రొసీడింగ్స్ ఇచ్చి మాధవి లతను తన ఛాంబర్‌లో అభినందించారు. రెక్టార్ ఆచ్యా కె.సమత పాల్గొన్నారు.

## కె.శ్రీరామ్ వికాస్ కి డాక్టరేట్



**ఏయూన్యూస్, జూన్ :** ఆంధ్రా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ , మెటలర్జికల్ ఇంజినీరింగ్ విభాగం పరిశోధకుడు కె.శ్రీరామ్ వికాస్ కు ఏయూ పీహెచ్‌డీ లభించింది. మెటలర్జికల్ ఇంజనీరింగ్ విభాగంలో తన పరిశోధనను విజయవంతంగా చేసారు. ఈసందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాద్ రెడ్డి, పీహెచ్‌డీకి సంబంధించిన ప్రొసీడింగ్స్ అందించి కె. శ్రీరామ్ వికాస్ అభినందించారు. ఈసందర్భంగా అధ్యాపకులు, పరిశోధకులు ఆయనను అభినందించారు.

## జనగన్నాధరావు నకు ఏయూ డాక్టరేట్




**ఎయు న్యూస్, జూన్:** ఆంధ్రా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ మెరైన్ ఇంజినీరింగ్ పరిశోధకుడు కె.ఎస్. జగన్నాధరావుకు ఏయూ పిహెచ్‌డి అవార్డు లభించింది. మెరైన్ ఇంజనీరింగ్ విభాగంలో తన పరిశోధన విజయవంతంగా చేసిన సందర్భంగా ఎయు వి.సి. ఆచార్య పి.వి.జి.డి. ప్రసాద్‌రెడ్డి పీహెచ్‌డీకి సంబంధించిన ప్రొసీడింగ్స్ అందించి జగన్నాధరావును ఆయన ఛాంబర్‌లో అభినందించారు. ఈసందర్భంగా అధ్యాపకులు మరియు పరిశోధకులు ఆయనను అభినందించారు.

# ఘనంగా ఏయూ దూర విద్యా కేంద్రం వ్యవస్థాపక దినోత్సవం



**ఏయూన్యూస్, జూన్:** ఆంధ్ర విశ్వకళాపరిషత్ దూర విద్యా కేంద్రం 52వ వ్యవస్థాపక దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. కేంద్రం ఆవరణలోగల వ్యవస్థాపక ఉపకులపతి డాక్టర్ లంకపల్లి. బుల్లయ్య విగ్రహానికి దూర విద్యా కేంద్ర సంచాలకులు ఆచార్య కె.విశ్వేశ్వరరావు పూలమాల వేసి నివాళి అర్పించారు. 1972లో అప్పటి ఆచార్యులు కె.వి.శివయ్య కృషితో ఈ కేంద్రం ఏర్పడిందన్నారు. అనంతరం వర్సిటీకి ప్రాతినిధ్యం వహించిన పలువురు వీసీలు ఈ కేంద్రం అభివృద్ధికి బాటలు వేశారన్నారు. ఈ సందర్భంగా దూర విద్యా కేంద్రం ప్రాంగణంలో మొక్కను నాటారు. కార్యక్రమంలో కేంద్రం అసోసి యేట్ డైరెక్టర్ ఆచార్య ఎం.వి.ఎస్.చంద్రశేఖర్, ఆచార్య కె. సత్యనారాయణ, ఆసో సియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అంబేడ్కర్ రాజు సిబ్బంది పాల్గొన్నారు.

# యువత ఆధ్యాత్మిక విలువలు పెంపొందించుకోవాలి

**ఏయూ న్యూస్, జూన్ :** యువత ఆధ్యాత్మికత, నైతిక విలువలు విద్యార్థి దశలోనే పెంపొందించు కోవాలని అధికార భాషా సంఘం మాజీ చైర్మన్, ప్రముఖ ద్విసహస్రావధాని మాడుగుల నాగ ఫణిశర్మ అన్నారు. ఆంధ్రవిశ్వ విద్యాలయంలోని గాంధేయ అధ్య కేంద్రాన్ని సందర్శించారు. అధ్యయన కేంద్రం సంచాలకులు డాక్టర్ చల్లా రామకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యశాలలో ఆయన 'గాంధీ అండ్ ఎసోటెరిక్ ఫిలాసఫీ' అనే అంశంపై మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ భారతీయ తాత్విక భావనలు, ప్రజల వివిధ మానసిక సమస్యలకు పరిష్కారాలను ఇస్తాయన్నారు. డాక్టర్ చల్లా కృష్ణవీర్ అభిషేక్, డాక్టర్ డి.కె.బి.ఎన్. ప్రసాద్ సంయుక్తంగా రచించిన 'సింహ వరాహ ముఖి' పుస్తకాన్ని ఆయన



ఆవిష్కరించారు. రచయితలను ఆయన అభినందించారు. కార్యక్రమంలో ఎస్.వి. వేదాంత సొసైటీ అధ్యక్షులు సత్యనారాయణ ఎం. వి.రాజశేఖర్, విజయకుమార్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఇంటర్న్‌సిప్‌లపై సమీక్ష సమావేశం

**ఏయూ న్యూస్, జూన్ :** విద్యార్థులకు ఇంటర్న్‌షిప్స్ కల్పనపై శనివారం రాష్ట్ర ఉన్నత విద్యమండలి సమీక్ష సమావేశం నిర్వహించింది. రాష్ట్ర ఉన్నత విద్య మండలి చైర్మన్ ఆచార్య కె.హేమచంద్రారెడ్డి అద్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, కంప్యూటర్ సెంటర్ సంచాలకులు భాస్కర రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఏయూ పరంగా ఇంటర్న్‌షిప్ కల్పనకు జరుగుతున్న కృషిని వివరించారు. వర్సిటీ పరంగా పూర్తిస్థాయిలో ఇంటర్న్‌సిప్స్ కల్పిస్తామని రిజిస్ట్రార్ వివరించారు.

## నాలుగేళ్ల బీఎస్సీకి దరఖాస్తులు ఆహ్వానం

**ఏయూన్యూస్, జూన్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయంలో నాలుగేళ్ల బీఎస్సీలో చేరడానికి స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ఏయూ డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ సంచాలకుడు ఆచార్య డి.ఎ.నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. మూడేళ్ల బీఎస్సీ (ఆనర్స్) సంవత్సరం ఎమ్మెస్సీ(ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ) సెల్ఫ్ సపోర్టు ప్రోగ్రాం కింద కోర్సు నిర్వహించడం జరుగుతోందన్నారు. పూర్తి వివరాలకు డిఓఏ కార్యాలయం సంప్రదించాలన్నారు.

# మైక్రోప్లాస్టిక్‌పై మూడు రోజుల శిక్షణ తరగతులు ప్రారంభం



**ఏయూ న్యూస్, జూన్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం మెరైన్ లివింగ్ రిసోర్సెస్ విభాగంలో యూరోపియన్ కమీషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మూడు రోజుల 'మైక్రోప్లాస్టిక్స్ అనాలసిస్, మిటిగేషన్, మేనేజ్‌మెంట్ స్ట్రాటజీస్' శిక్షణ కార్యక్రమాన్ని రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ ప్రారంభించారు. యూనివర్సిటీకి అందించిన పరిశోధన ప్రాజెక్టులో భాగంగా 15 మందికి ఈ అంశంపై ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు. విశిష్ట అతిథి రెక్టార్ ఆచార్య కె.సమత మాట్లాడుతూ సముద్ర జీవుల మనుగడ ఎంతో ప్రధానమన్నారు. ప్లాస్టిక్ కాలుష్యం కారణంగా దీనికి తీవ్ర నష్టం జరుగుతోందని, దీనిని నియంత్రించే విధానాలపై అధ్యయనాలు జరగాలని సూచించారు. కార్యక్రమానికి విభాగాధిపతి ఆచార్య పి.జానకీరాం కన్వీనర్‌గా, గౌరవ ఆచార్యులు కె.ఉమాదేవి సమన్వయకర్తగా వ్యవహరించారు. అనంతరం ఆచార్య ఇ.ఉదయ భాస్కర రెడ్డి, ఆచార్య సాల్మన్ రాజు, ఆచార్య మురళీకృష్ణ కుమార్, రవి ఈశ్వరపు తదితరులు ప్రత్యేక ప్రసంగాలు అందించారు. విభాగ అధ్యాపకులు ప్రాక్టికల్‌గా శిక్షణ అందించారు. రెక్టార్ సమతను రిజిస్ట్రార్ ఎంఎల్ఆర్ విభాగం ఆచార్యులు సత్కరించారు.




# ఏయూ లీగల్ అడ్వైజర్‌గా సుబ్రహ్మణ్యం

**ఏయూ న్యూస్ , జూన్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం లీగల్ అడ్వైజర్‌గా న్యాయవాది ఈర్లె సుబ్రహ్మణ్యం నియమితులయ్యారు. ఈ మేరకు ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణమోహన్ ఇటీవల ఆయనకు ఉత్తర్వులు అందజేశారు. సుబ్రహ్మణ్యం జిల్లా కోర్టులు, హైకోర్టు, సుప్రీం కోర్టులలో వర్సిటీకి న్యాయ సలహాదారుగా వ్యవహరించనున్నారు. వర్సిటీ న్యాయ పరమైన సలహాలతో పాటు అవగాహన ఒప్పందాలను పరిశీనకు న్యాయ పరమైన సహకారం అందిస్తారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డితో పాటు వర్సిటీ ఉన్నతాధికారులు ఆయనకు అభినందనలు తెలిపారు.



# ఎం.ఎల్.ఆర్ లో ముగిసిన మైక్రోప్లాస్టిక్స్ శిక్షణ





**ఏయూ న్యూస్, జూన్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం మెరైన్‌లివింగ్ రీసోర్సెస్ విభాగంలో నిర్వహించిన మూడు రోజుల శిక్షణ తరగతులు బుధవారం ముగిసాయి. సూక్ష్మప్లాస్టిక్ విశ్లేషణ నియంత్రణ నిర్వహణ పై ఈసదస్సు జరిగింది. ముఖ్యఅతిథిగా ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్ పాల్గొని మాట్లాడుతూ ప్లాస్టిక్‌నిషేధం ఉందని, ప్రజలు ప్లాస్టిక్ వాడకం తగ్గించాలన్నారు. సూక్ష్మ ప్లాస్టిక్ వాడకం అనేక అనర్థాలు వస్తాయన్నారు. సూక్ష్మ ప్లాస్టిక్ సముంద్ర జలాల్లో కలిసి జల చరాలకు హాని కల్గిస్తున్నాయన్నారు. వీటిని వాడకం పూర్తి గా ప్రభుత్వం నిషేదించిందన్నారు. భూమిపై ఉన్న ప్లాస్టిక్ కవర్లు కూడా చాలా ప్రమాదకరంగా ఉందని, పశువులు ఈ ప్లాస్టిక్ కవర్లు తినడం వలన అనారోగ్యానికి గురవుతున్నాయన్నారు. వీలైనంత వరకు ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగం తగ్గించి కాగితపుసంచులు చేపట్లాని సూచించారు. అనంతరం రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్ సదస్సులో పాల్గోన్న పరిశోధకులుకు ప్రశంసా పత్రాలు నుఅందించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.ఆర్ విభాగం హెడ్ ఆచార్య పి. జానకీరామ్, సదస్సు కన్వీనర్ ఆచార్య ఉమాదేవి. పాల్గోన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం





**ఏయూ న్యూస్, జూన్ :యోగా ఆరోగ్యనికి ఎంతో మేలు చేస్తుందని** యోగ మాస్టర్, జిల్లా యోగ అసోసియేషన్స్ సెక్రెటరీ, ఓం ఉచిత యోగా సంస్థల వ్యవస్థాపకుడు చిలక వెంకట రమేశ్ అన్నారు. 9వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని బీచ్ రోడ్ గల గాదిరాజు పెలేస్, కన్వెన్షన్ హాల్ లో యోగాసనాలు ప్రాణాయామము, ధ్యాన సంబంధించిన యోగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సుమారు 500 మంది పాల్గొన్న ఈ కార్యక్రమంలో వి..మురళీధరన్, ఆంధ్రాయూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, ఆచార్య పి.వి.జి.డి. ప్రసాద్ రెడ్డి, ఆచార్య భాను కుమాం, శాంతారామ్, యోగ రాజు ,గాదిరాజు హల్ డైరెక్టర్ వర్మ గదిరాజు,డైరెక్టర్ కాశీ విశ్వనాధ్ బీజేపీ ప్రెసిడెంట్ రవీంద్ర మేడపాటి మధుసూధన్ సురేశ్‌బాబు బ్రహ్మకుమారి రామేశ్వరి మేడం గారు గారు, CI కళ్యాణి పాల్గొని యోగా విశిష్ఠతను తెలుపుతూ మాట్లాడటం జరిగింది. అనంతరం యోగా అసోసియేషన్ ప్రతినిధులు ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ఘనంగా సత్కరించారు.





## నాలుగేళ్ల డిగ్రీ విద్యా విధానంపై

# అవగాహన



**ఏయూ న్యూస్, జూన్ :** రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ విద్యా విధానంలో వచ్చిన మార్పుల గురించి సమత కళాశాలలో సదస్సు జరిగింది. సింగిల్ మేజర్ ,సింగిల్ మైనర్ , సబ్జెక్టుల ఎంపిక కోసం అవగాహన కార్యక్రమాన్ని ఏ. పి. ఎస్. సి. హెచ్. ఈ, ఆంధ్ర యూనివర్సిటీ సూచనల ప్రకారం అవాగాహన కార్యక్రమం . ఈ అవగాహన కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా జరిగిన మార్పులు, నాలుగు సంవత్సరాల హానర్స్ డిగ్రీలో భాగంగా సింగిల్ మేజర్, సింగిల్ మైనర్ సబ్జెక్టుల ఎంపిక స్కిల్ డెవలప్మెంట్ కోర్సులు, స్కిల్ ఎన్హాన్స్మెంట్ కోర్సులు మల్టీ డిసిప్లినరీ కోర్సులు,ఆడిట్ కోర్సులు , ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ కోర్సులు, మొదలైన వాటి గురించి ఇంచార్జి ప్రిన్సిపాల్ ఆచార్య జి. శ్రీనివాసరావు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి విద్యార్థులకు విద్యార్థులయొక్క తల్లిదండ్రులకు సందేహాలను నివృత్తి చేశారు. కళాశాల డీన్ ప్రొఫెసర్ ఎస్. విజయ రవీంద్ర జి. కోటేశ్వరరావు సిమ్స్ డైరెక్టర్ రామలక్ష్మి, విద్యార్థులు ,విద్యార్థులు యొక్క తల్లిదండ్రులు పాల్గొన్నారు.


## 'సమత' కళాశాలలో దిశ చట్టం గురించి

# అవగాహన సదస్సు



**ఏయూ న్యూస్, జూన్:** స్థానిక సమత కళాశాల ఎన్. ఎస్. ఎస్ ఆధ్వర్యంలో దిశ చట్టం గురించి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దిశ పోలీస్ స్టేషన్ ఎండాడ సబ్ ఇన్స్పెక్టర్ వై రూపవతి విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం రూపవతి మాట్లాడుతూ ఈ చట్టంలో మహిళలు, చిన్నారులపై తీవ్రమైన నేరాలకు పాల్పడితే ఉరిశిక్ష విధిస్తారని, సోషల్ మీడియాలో మహిళల పట్ల అసభ్యంగా మాట్లాడిన అసభ్యంగా ప్రవర్తించిన రెండేళ్ల జైలు శిక్ష భారీ జరిమానా తప్పదని ఇలాంటి ఆసక్తికరమైన విషయాలు ఈ దిశ చట్టంలో చాలా ఉన్నాయని తెలియజేశారు. అనంతరం కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ అండ్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి. శ్రీనివాస్ మాట్లాడుతూ కళాశాలలో చదువుకునే ప్రతి విద్యార్థిని చాలా అప్రమత్తంగా ఉండాలని సోషల్ మీడియాలో వేధింపులకు పాల్పడే వారిని శిక్షించేందుకు ఐ. పీ. సీ లో 354 (ఇ) అనే కొత్త చట్టం తీసుకొచ్చారన్నారు. ఈ చట్ట ప్రకారం మొదటి తప్పుకు రెండు సంవత్సరములు జైలు శిక్ష, రెండవ తప్పుకు నాలుగు సంవత్సరాలు జైలు శిక్ష విధిస్తారని, అందుకోసం ప్రతి విద్యార్థిని ఫోన్లో తప్పనిసరిగా దిశ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని తెలియజేశారు. అనంతరం ప్రతి విద్యార్థి మొబైల్ ఫోన్లో దిశ యాప్ ను డౌన్లోడ్ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ ప్రొఫెసర్ ఎస్. విజయ రవీంధ్ర, ఏయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ హరనాథ్, ఎన్. ఎస్. ఎస్ . పి . ఓ లు డాక్టర్ బి. రాజేష్ కుమార్ అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా గణాంకాల దినోత్సవ వేడుకలు






**ఏయూ న్యూస్, జూన్ :** ఆర్థిక ప్రణాళికా రంగాలలో, విధానాల రూపకల్పనలో గణాంకాల పాత్ర, ప్రాముఖ్యతను ఎంతో కీలకమని పి. గాంధీ పేర్కొనావ్నరు. సమత కళాశాలలో ఏర్పాటుచేసిన గణాంకాల దినోత్సవ వేడుకలకు హాజరైన ముఖ్య అతిథి పి. గాంధీ మాట్లాడుతూ దివంగత ప్రొఫెసర్ ప్రశాంత చంద్ర మహాలనోబిస్ జయంతిని పురస్కరించుకొని గణాంకాలు, ఆర్థిక, ప్రణాళిక రంగాల్లో ఆయన చేసిన కృషికి గుర్తుగా ప్రతి ఏటా జూన్ 29న గణాంకాల దినోత్సవం జరుపుకున్నట్లు తెలియజేశారు. అనంతరం కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి. శ్రీనివాసరావు మాట్లాడుతూ మన దైనందిక జీవితంలో గణాంకాల వినియోగాన్ని ప్రాచుర్యం లో తెచ్చేందుకు ప్రభుత్వం గణాంకాల దినోత్సవాన్ని జరుపుతుందని, ఇది విధానాలని రూపొందించేందుకు కీలక పాత్ర పోషించిందని అందుకే 2007వ సంవత్సరం నుంచి ఈ కార్యక్రమాన్ని జరుపుకుంటున్నారని తెలియజేశారు. అనంతరం కళాశాల స్టాటస్టిక్ హెచ్. ఓ. డి పద్మజ మాట్లాడుతూ ప్రొఫెసర్ ప్రశాంత చంద్ర మహాలనోబిస్ ఒక ప్రసిద్ధ భారతీయ శాస్త్రవేత్తని, అనువర్తిత గణాంకవేత్తని, అతను దూరం, గణాంక కొలత, యాదృచ్ఛిక నమూనాన్ని, ప్రవేశపెట్టారని తెలియజేశారు. అంతేకాకుండా మొదటి ప్రణాళిక సంఘంలో అధ్యక్షులని మొదటి పంచవర్ష ప్రణాళిక రూపొందించడంలో ఆయన కీలకపాత్ర వహించారని తెలియజేశారు. అనంతరం విద్యార్థుల్లో వ్యాసరచన మరియు క్విజ్ మరియు చార్ట్ ప్రిపరేషన్ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను కళాశాల డీన్ ప్రొఫెసర్ ఎస్. విజయ రవీంద్ర చేతుల మీదుగా అందజేశారు. అనంతరం కళాశాల విద్యార్థులచే ఏర్పాటు చేసిన స్టాల్ లను ముఖ్యఅతిథి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హెడ్ దేవిక హెడ్, కళాశాల విద్యార్థులు అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీశ్రీ రచనలతో సామాజిక వికాసం




**ఏయూ న్యూస్, జూన్ :** మహాకవి శ్రీశ్రీ రచనలతో సామాజిక వికాసం సాధ్యమైందని మిసెస్ ఏవీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం. సింహాద్రినాయుడు అన్నారు. శ్రీశ్రీ 40వ వర్ధంతి సందర్భంగా ఏవీఎన్ కళాశాలలో గురువారం సాయంత్రం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సింహాద్రినాయుడు మాట్లాడుతూ శ్రీరంగం శ్రీనివాసరావు (శ్రీ శ్రీ) మద్రాస్‌లో తన విద్యాభ్యాసాన్ని పూర్తిచేసుకొని తొలుత జువాలజీ విభాగంలో డిమానిస్ట్రేటర్ గా ఏవీఎన్ కళాశాలలోనే పనిచేశారని, అటువంటి గొప్ప వ్యక్తి ఇదే కళాశాలలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించడం తమ సంస్థకు ఎంతో గౌరవమన్నారు. ఆలిండియా సేవ్ ఎడ్యుకేషన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి ఎస్. గోవిందరాజులు మాట్లాడుతూ ఎన్నో కథలు, రచనలు, సంకలనాలు చేసి సామాజిక మార్పునకు శ్రీ శ్రీ శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. గొప్ప వ్యక్తులను స్మరించుకోవడంతో పాటు వారి జీవన విధానాన్ని నేటి సమాజం తెలుసుకొని జీవించాలన్నారు. ఆలిండియా డెమోక్రటిక్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ (ఏఐడీఎస్ వో) విశాఖ నగర అధ్యక్షుడు కె. అభిలాష్ మాట్లాడుతూ యువత నైతిక విలువలతో మెలగాలని, సామాజిక బాధ్యతతో పనిచేయాలని పేర్కొన్నారు. శ్రీశ్రీ సమాజానికి అందించి సాహిత్య సేవను ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



# వైఎస్ఆర్‌కు నివాళి

**ఏయూ న్యూస్, జూన్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం పరిపాలనా విభాగం వద్ద ఉన్న వై. ఎస్. ఆర్ విగ్రహానికి ఏయూ ఉద్యోగులు పూల మాల వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా నాన్ టీచింగ్ స్టాఫ్, డాక్టర్ బి. వి. రమణారెడ్డి, లక్షణ రెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వై. ఎస్. ఆర్ ప్రజల సంక్షేమం కోసం అహర్నిషలు కృషి చేసారని, ఆయన అడుగు జాడల్లో ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేసారన్నారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారికి సంక్షేమ కార్యక్రమాలు అందుబాటులోకి తెచ్చారన్నారు. అలాగే ప్రజలకు ఆరోగ్యశ్రీ తోపాటు మహిళా అభివృద్ధికి కృషి చేసారన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ ఉద్యోగులు, వివిధ శాఖలు కు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422